క్లుప్తంగా

ఎన్నిక


మోహన్

జఫర్‌గఢ్: మండలంలోని ఓబులాపూర్ గ్రామానికి చెందిన గబ్బెట మోహన్ ఏబీవీపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడిగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. సిద్దిపేటలో ఈ నెల 23, 24, 25 తేదీల్లో జరిగిన ఏబీవీపీ రాష్ట్ర కార్యవర్గ సమావేశాల్లో నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ రానున్న రోజుల్లో విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి పోరాటాలు నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు.

బూత్ అధ్యక్షుడి..



జనగామ: పట్టణంలోని 27వ వార్డులో 257 పోలింగ్ బూత్ అధ్యక్షుడిగా లగిషెట్టి వీరలింగం ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీజేపీ అభివృద్ధికి తనవంతు కృషి చేస్తానని తెలిపారు. మున్సిపల్ ఫ్లోర్ లీడర్ మహంకాళి హరిశ్చంద్ర గుప్త, నాయకులు సోడ రమేష్, అనిల్‌గౌడ్, గణపుకం కార్తీక్, లగిషెట్టి వెంకటేశ్వర్లు, చెంద్రయ్య, అజయ్, సత్యం తదితరులు పాల్గొన్నారు.

ది జనగామ లారీ ఓనర్స్ అసోసియేషన్ నూతన కమిటీ



జనగామ రూరల్: వ్యవసాయ మార్కెట్లోని ది జనగామ లారీ ఓవర్ అసోసియేషన్ నూతన కమిటీని గురువారం ఎన్నుకున్నారు. కమిటీ అధ్యక్షుడిగా ఎంఏ కాలిద్, ప్రధాన కార్యదర్శిగా ఎస్.రాజశేఖర్, కోశాధికారిగా శ్రీశైలం ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా కాలిద్ మాట్లాడుతూ లారీ ఓనర్ల సమస్యల పరిష్కారానికి నూతన కమిటీ కృషి చేస్తుందన్నారు. జి.నరేందర్, ఎండీ.రఫీక్, ఎండీ.జహంగీర్, ఎండీ అంజాద్, యూసుఫ్ ఖాన్, సతీష్, సంపత్ కుమార్, రషీద్, రజాక్ తదితరులు పాల్గొన్నారు.

సత్కారం



జనగామ: మండలంలోని ఎల్లంల గ్రామానికి చెందిన పాస్టర్ బక్క ఏలియా ఇటీవల రాష్ట్ర గవర్నెన్స్ వింగ్ ఉపాధ్యక్షుడిగా నియమితులయ్యారు. కాగా, గురువారం స్వగ్రామంలో సహచర మిత్రులు ఘనంగా ఆయనను సత్కరించారు. ప్రస్తుతం ఆయన హైదరాబాద్‌లోని గౌతంనగర్ డివిజన్ ఇందిరానెహ్రూనగర్‌లోని హిల్ చర్చి పాస్టర్‌గా కొనసాగుతున్నారు. ఎల్లంలకు చెందిన ఏలియాకు ఇంతటి కీర్తి రావడం సంతోషంగా ఉందని వారు అన్నారు.

అరెస్టు సరికాదు

జనగామ రూరల్: బీఆర్ఎస్ నాయకుడు, ఎస్సీ, ఎస్టీ కమిషన్ మాజీ చైర్మన్ ఎర్రోళ్ల శ్రీనివాస్‌ను అరెస్టు చేయడం సరికాదని బీఆర్ఎస్వీ జిల్లా కోఆర్డినేటర్ రావుల తిరుమల్‌రెడ్డి అన్నారు. జిల్లా కేంద్రంలో గురువారం ఆయన విలేకరులతో మాట్లాడారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం బీఆర్ఎస్ నాయకులపై కక్షసాధింపు చర్యలకు పాల్పడుతుందన్నారు. తక్షణమే శ్రీనివాస్‌ను విడుదల చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

యాదగిరిగుట్ట గిరిప్రదక్షిణకు తరలిన భక్తులు



జనగామ: ప్రముఖ పుణ్యక్షేత్రం యాదగిరిగుట్టలో స్వామివారి స్వాతి నక్షత్రం పురస్కరించుకుని గురువారం జరిగిన గిరిప్రదక్షిణకు జిల్లా నుంచి వందలాది మంది భక్తులు తరలివెళ్లారు. ప్రదక్షిణ అనంతరం, మెట్ల మార్గాన కొండపైకి వెళ్లి స్వామిని దర్శించుకున్నారు. కాగా శివరామకృష్ణ భజన మండలికి చెందిన ప్రతినిధి సిద్దేశ్వర్ ఆధ్వర్యంలో భక్తులు తరలి వెళ్లి సంకీర్తనలు, భజనలు చేశారు.

లక్ష్మీనర్సింహస్వామి కొండ చుట్టూ..



జఫర్‌గఢ్: మండల కేంద్రంలో ఉన్న వేల్పుగొండపై వెలసిన లక్ష్మీనర్సింహస్వామి కొండ చుట్టూ భక్తులు, గ్రామస్తులు భక్తిశ్రద్ధలతో గిరిప్రదక్షిణ చేశారు.

శిథిలావస్థలో పీఏసీఎస్ భవనం

- ఎప్పుడు కూలుతుందోనని ఆందోళనలో సిబ్బంది
- నూతన భవనాన్ని మంజూరు చేయాలని స్థానికుల విజ్ఞప్తి


జఫర్‌గఢ్‌లో శిథిలావస్థలో ఉన్న సొసైటీ భవనం, ఇన్‌సెట్‌లో (భవనం లోపల ఏర్పడిన పగుళ్లు)

జఫర్‌గఢ్: మండల కేంద్రంలోని ప్రాథమిక సహకార సొసైటీ భవనం పూర్తిగా శిథిలావస్థకు చేరుకుంది. భవన నిర్మాణం కోసం ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపి ఏళ్లు గడుస్తున్నా ఇప్పటి వరకు నూతన భవనం మంజూరు కాలేదు. చేసేది ఏమిలేక ఇబ్బందుల నడుమ సిబ్బంది అందులోనే కార్యకలాపాలను కొనసాగిస్తున్నారు. దీంతో ఎప్పుడు భవనం కూలి ఏ ప్రమాదం జరుగుతుందోనని కార్యాలయ సిబ్బంది, రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

సొసైటీ పరిధిలో 5,900 మంది రైతులు

గత కొన్నేళ్ల క్రితం మండలంలోని జఫర్‌గఢ్, కూనూర్, తమ్మడపల్లి (ఐ) గ్రామాల్లో ప్రభుత్వం సహకార సొసైటీలను ఏర్పాటు చేయడంతో పాటు అప్పట్లోనే పక్కా భవనాలను నిర్మించారు. అనంతరం ప్రభుత్వం తమ్మడపల్లి (ఐ), కూనూర్ సొసైటీలను తొలిగించి మండల కేంద్రంలో ఉన్న జఫర్‌గఢ్ సహకార సొసైటీ కిందికి వాటిని తీసుకొచ్చి ఒకే సొసైటీగా ఏర్పాటు చేసింది. ఈ సొసైటీ పరిధిలో ప్రస్తుతం 5,900 మంది రైతులు ఉన్నారు. ఇందులో 1,200 మంది రైతులు వివిధ రకాల పంట రుణాలు పొందారు. వీటితో పాటు రైతులు పండించిన ధాన్యాన్ని కొనుగోలు చేసేందుకు పలు గ్రామాల్లో కొనుగోలు సెంటర్లను ఏర్పాటు చేశారు. పంటల సాగుకు కావాల్సిన సబ్సిడీ విత్తనాలు, ఎరువులు, పురుగుల మందులు సరఫరా చేస్తున్నారు.

ఇబ్బందులు పడుతున్న సిబ్బంది, రైతులు

ఎన్నో ఏళ్ల కింద నిర్మించిన సొసైటీ భవనం పూర్తిగా శిథిలావస్థకు చేరుకుంది. భవనం పైపెచ్చులు ఊడిపడి పగుళ్లు ఏర్పడ్డాయి. వర్షం వస్తే భవనం ఎదుట పెద్ద చెరువులా మారడంతోపాటు నీరు కార్యాలయంలోకి రావడంతో సిబ్బంది, రైతులు తీవ్ర ఇబ్బందులకు గురికావాల్సి వస్తోంది. భవనం ఎప్పుడు కూలి ఏ ప్రమాదం సంభవిస్తుందోనని ఆందోళన చెందుతున్నారు. నూతన భవనం నిర్మాణం కోసం ప్రభుత్వానికి రూ. 2 కోట్లతో ప్రతిపాదనలు పంపినప్పటికీ ఇప్పటి వరకు మంజూరుకు నోచుకోలేదు. ఇటీవల ఎమ్మెల్యే కడియం శ్రీహరి సైతం నూతన భవనాన్ని త్వరలో మంజూరు చేయిస్తానని హామీ ఇచ్చినా అమలుకు నోచుకోవడం లేదు. ఇప్పటికైనా ప్రభుత్వం వెంటనే కొత్త భవనాన్ని మంజూరు చేయాలని స్థానికులు కోరుతున్నారు.

ప్రతిపాదనలు పంపాం..

ప్రస్తుతం సొసైటీ భవనం పూర్తి స్థాయిలో శిథిలావస్థకు చేరుకుంది. నూతన భవనం నిర్మాణం కోసం రూ. 2 కోట్లతో ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపాం. భవనం నిర్మాణ విషయంలో ఎమ్మెల్యే కడియం శ్రీహరి హామీ ఇవ్వడం జరిగింది. ఎమ్మెల్యే సహకారంతో త్వరలో నూతన భవనం మంజూరు కానుంది.

– తీగల కర్ణాకర్‌రావు, సొసైటీ చైర్మన్

ర్యాలీని విజయవంతం చేయాలి

- డీసీసీ అధ్యక్షుడు కొమ్మూరి


మాట్లాడుతున్న ప్రతాప్‌రెడ్డి

జనగామ: జిల్లా కేంద్రంలో నేడు(శుక్రవారం) నిర్వహించనున్న ర్యాలీని విజయవంతం చేయాలని డీసీసీ అధ్యక్షుడు కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి కోరారు. గురువారం పట్టణ అధ్యక్షుడు చెంచారపు బుచ్చిరెడ్డి అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఉదయం 10.30 గంటలకు చౌరస్తాలో అంబేడ్కర్ విగ్రహానికి పూలమాల వేసి ర్యాలీ నిర్వహించనున్నట్లు తెలిపారు. అనంతరం కలెక్టర్‌కు మెమోరాండం అందించడం జరుగుతుందన్నారు. ఈ ర్యాలీకి నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. పీసీసీ సభ్యుడు చెంచారపు బుచ్చిరెడ్డి, మార్కెట్ చైర్మన్ బనుక శివరాజ్‌యాదవ్, గ్రంథాలయ చైర్మన్ రావబాబు, పట్టణ అధ్యక్షుడు చెంచారపు బుచ్చిరెడ్డి, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ వంగాల కళ్యాణి, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

కేంద్ర పథకాలను సద్వినియోగం చేసుకోండి

పద్మశాలి సంఘం నాయకుడు దామోదర్


ఫుడ్ ప్రాసెసింగ్ కంపెనీ ప్రారంభంలో దామోదర్

చిల్పూరు: కేంద్రం నుంచి వచ్చే పథకాలను నిరుద్యోగ యువత సద్వినియోగం చేసుకోవాలని పద్మశాలి సంఘం రాష్ట్ర నాయకుడు, మండల అధ్యక్షుడు గజ్జెల దామోదర్ అన్నారు. మండల కేంద్రంలోని చిల్పూరుగుట్ట సమీపంలో ప్రధాన మంత్రి ఫార్మలేషన్ ఆఫ్ మైక్రో ఫుడ్ ప్రాసెసింగ్ ఎంటర్‌ప్రైజెస్ స్కీం ద్వారా మండలంలోని మల్కాపూర్ గ్రామానికి చెందిన బండారి రాజేష్‌కు రూ. 18 లక్షలు మంజూరు కాగా గురువారం మహేశ్వర ఎంటర్ ప్రైజెస్‌ను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా పలు సూచనలు చేశారు. కార్యక్రమంలో బండారి రాజ్‌కుమార్, పోలేపల్లి రంజిత్‌రెడ్డి, విక్రం, నరేష్, శేఖర్, రాజయ్య, భూషణ్, రాజశేఖర్, రాజేశ్వర్, గడ్డం శంకర్, శ్రీకాంత్ పాల్గొన్నారు.

కరెన్సీపై అంబేడ్కర్ ఫొటో ముద్రించాలి


వినతిపత్రం అందజేస్తున్న ఫొటో సాధన నాయకులు

జనగామ రూరల్: కరెన్సీపై అంబేడ్కర్ ఫొటో ముద్రించేలా కృషి చేయాలని సాంస్కృతిక సారధి చైర్మన్ వెన్నెలను అంబేడ్కర్ ఫొటో సాధన సమితి జాతీయ అధ్యక్షుడు జెరిపోతుల పరుశురామ్ కోరారు. ఈ మేరకు గురువారం హైదరాబాద్ ప్రధాన కార్యాలయంలో ఆమెకు వినతి పత్రం అందజేశారు. జాతీయ సలహాదారులు ఆళ్ల రామకృష్ణ, బొల్లి స్వామి, గట్టగల్ల సంజీ పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి ఆర్థికసాయం


ఆర్థికసాయం అందజేస్తున్న హెచ్‌యూ ప్రతినిధులు

దేవరుప్పుల: మండలంలోని ధర్మాపురం రెవెన్యూ పరిధి లక్ష్మణ్‌తండా గ్రామానికి చెందిన ట్రాక్టర్ డ్రైవర్ బానోత్ రాజు రెండు రోజుల కిందట రోడ్డు ప్రమాదంలో దుర్మరణం పొందాడు. కాగా, బాధిత కుటుంబానికి హార్వేస్టర్ యూనియన్ రూ.26 వేల సాయం అందించి ప్రగాఢ సంతాపాన్ని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా హార్వెస్టర్ యూనియన్ అధ్యక్షుడు నాగరాజు మాట్లాడుతూ అకాల మరణం పొందిన కార్మికుల కుటుంబాలను ఆదుకునేందుకు ప్రభుత్వం తగిన సాయం అందించాలని కోరారు. కార్యక్రమంలో యూనియన్ అధ్యక్షుడు నాగరాజు, ఉపాధ్యక్షులు రమేష్ ,యాకన్న, అఖిల్, రవి, ట్రాక్టర్ యూనియన్ అధ్యక్షుడు వీరన్న, ట్రాక్టర్ ఓనర్స్ ప్రతినిధులు వీరు నాయక్, రవి జేహిందర్, మహేష్, వీరన్న, కిషన్, దేవ, సంజీవ, వాసు, జాంబ తదితరులు పాల్గొన్నారు.

పార్టీ బలోపేతానికి పాటుపడాలి

బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి రమేశ్


మాట్లాడుతున్న రమేశ్

బచ్చన్నపేట: బీజేపీ బలోపేతానికి నాయకులు, కార్యకర్తలు పాటుపడాలని పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి చౌడ రమేశ్ అన్నారు. గురువారం మండల కేంద్రంలో మండల అధ్యక్షుడు చిమ్ముల నరేందర్‌రెడ్డి అధ్యక్షతన జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో అన్ని స్థానాల్లో పోటీ చేయాలని సూచించారు. దొంతుల చంద్రమౌళి, గణేష్, నర్సింహులు, రాంబాబు, మల్లేశం, రాజు పాల్గొన్నారు.

ప్రజాసమస్యలపై నిరంతర పోరాటం


పార్టీ కార్యాలయంలో జెండా ఎగురవేస్తున్న రాజారెడ్డి


స్టేషన్‌ఘన్‌పూర్: వేడుకల్లో నాయకులు

- సీపీఐ జిల్లా కార్యదర్శి రాజారెడ్డి

జనగామ రూరల్: ప్రజాసమస్యలపై తమ పార్టీ నిరంతరం పోరాటం చేస్తోందని సీపీఐ జిల్లా కార్యదర్శి, మాజీ ఎమ్మెల్యే రాజారెడ్డి పేర్కొన్నారు. పార్టీ స్థాపించి 99 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా జిల్లా కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో రాజారెడ్డి.. పార్టీ జెండాను గురువారం ఎగురవేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పార్టీ ఆవిర్భవించిన నాటి నుంచి నేటి వరకు శ్రమజీవుల హక్కులతోపాటు ప్రజా సమస్యలపై నిరంతరం పోరాటాన్ని సాగిస్తున్నట్లు తెలిపారు. తమ పోరాటాల ఫలితంగా అనేక సమస్యలు పరిష్కారమైనట్లు చెప్పారు. ముఖ్యంగా ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై అలుపెరగని పోరాటాన్ని సాగిస్తున్నట్లు తెలిపారు. ఎర్రజెండా ద్వారానే పేదలకు న్యాయం జరుగుతుందని అభిప్రాయపడ్డారు. పార్టీ ఆవిర్భవించి వంద సంవత్సరాలు పూర్తి చేసుకుంటున్న సందర్భంగా గ్రామగ్రామాన జెండాలు ఆవిష్కరించడం జరుగుతున్నదన్నారు. కార్యక్రమంలో పార్టీ జిల్లా నాయకులు ఆకుల శ్రీనివాస్, సొప్పరి సోమయ్య, మోటే శ్రీశైలం, యాకుబ్, అరుణ, గుర్రం మధు, గూగుల్ సఖి, ఐలయ్య, నగేశ్, సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు.

పేదల పక్షపాతి సీపీఐ

స్టేషన్‌ఘన్‌పూర్: సీపీఐ పార్టీ ఆవిర్భావం నుంచి పేద ప్రజల పక్షపాతిగా పనిచేస్తుందని పార్టీ జిల్లా కౌన్సిల్ సభ్యుడు ఎండీ.యూనుస్, మండల కార్యదర్శి సముద్రాల రాజు అన్నారు. సీపీఐ ఆవిర్భావ దినోత్సవ కార్యక్రమాన్ని ఘన్‌పూర్ డివిజన్ కేంద్రంలో గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథులుగా హాజరైన వారు ముందుగా పార్టీ జెండాను ఆవిష్కరించారు. అనంతరం వారు మాట్లాడారు. సీపీఐ పార్టీ మొదటి నుంచి కార్మిక, కర్షక వర్గాలకు అండగా ఉంటూ ఎన్నో పోరాటాలు చేసిందని, దేశ స్వాతంత్ర్య ఉద్యమంలో సీపీఐ కీలకంగా పనిచేసిందన్నారు. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో పాల్గొని భూస్వాములకు వ్యతిరేకంగా పేద రైతుల నిలిచి సీపీఐ పోరాటాలు చేసిందన్నారు. సీపీఐ పార్టీ ఆవిర్భవించి 99 సంవత్సరాలు పూర్తయి వందేళ్లలోకి అడుగిడిందని, అనునిత్యం పేద ప్రజలు, కార్మికులు, కర్షకుల పక్షపాతిగా ప్రజాపోరాటాలు నిర్వహిస్తామన్నారు. పార్టీ నాయకులు ఆశీర్వాదం, తోట రమేష్, పొన్న సాయిలు, నాగరాజు పాల్గొన్నారు.

చిల్పూరులో..

చిల్పూరు: సీపీఐ ఆవిర్భావ దినోత్సవాన్ని మండలంలో నిర్వహించారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలో మండల కార్యదర్శి బోనగిరి కుమారస్వామి పార్టీ జెండాను ఎగురవేసి స్వీట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో కట్ట ఎల్లయ్య, పిట్టల కుమారస్వామి, రచ్చ వెంకటయ్య, వంగ చంద్రమౌళి, మోతె వెంకటయ్య, కార్యకర్తలు హాజరయ్యారు.

పేదలకు అండగా సీపీఐ

బచ్చన్నపేట: భారత కమ్యునిష్టు పార్టీ పేదలకు అండగా నిలుస్తుందని ఆ పార్టీ మండల కార్యదర్శి బంటు పాండు అన్నారు. పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా మండల కేంద్రంలోని ప్రధాన చౌరస్తాలో జెండావిష్కరణ చేశారు.

ఆలయానికి మకర తోరణాల సమర్పణ



పాలకుర్తి టౌన్: వల్మిడి సీతారామచంద్రస్వామి దేవాయాలయానికి భక్తుడు ఇత్తడి మకర తోరణాలను సమర్పించినట్లు ఆలయ ఈఓ సల్వాది మోహన్‌బాబు గురువారం తెలిపారు. జిల్లా కేంద్రానికి చెందిన భక్తుడు బెలిదె ఉపేంద్రర్, పద్మ దంపతులు ఆలయంలోని ఉప ఆలయాలు శ్రీగోదాదేవి, ఆంజనేయస్వామి, శ్రీరామానుజాచార్య విగ్రహాలకు రూ.60 వేల విలువైన మూడు మకర తోరణాలు సమర్పించినట్లు ఈఓ చెప్పారు. ఆలయ అర్చకుడు సుందరాచార్యులు, సిబ్బంది నవీన్, కమార్, చంద్రయ్య పాల్గొన్నారు.

సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలి



జఫర్‌గఢ్: సైబర్ నేరాలపై ప్రతీఒక్కరు అప్రమత్తంగా ఉండాలని ఏఎస్సై వెంకటనారాయణ అన్నారు. మండల కేంద్రంలోని గాంధీ సెంటర్‌లో సైబర్ నేరాలు, హెల్మెంట్‌పై అవగాహన కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రోజు రోజుకూ సైబర్ నేరాలు పెరిగిపోతున్నాయన్నారు. వీటిపై ప్రతి ఒక్కరు జాగ్రత్తగా ఉండాలన్నారు. పోలీస్ సిబ్బంది, గ్రామస్తులు, ప్రయాణికులు పాల్గొన్నారు.

క్రీడాకారులకు దుస్తుల పంపిణీ


జనగామ రూరల్: క్రీడాకారులతో రోహిత్‌సింగ్



కొడకండ్ల: చద్దర్ల పంపిణీలో శ్రీనివాస్

జనగామ రూరల్: రాష్ట్ర స్థాయి సీఎం కప్ పోటీలకు ఎంపికైన క్రీడాకారులకు జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అదనపు కలెక్టర్ రోహిత్‌సింగ్, పెద్ది వెంకటనారాయణగౌడ్ క్రీడా దుస్తులను గురువారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర స్థాయి పోటీల్లో ప్రతిభను కనబర్చి జాతీయ స్థాయి పోటీలకు ఎంపిక కావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా యువజన, క్రీడల అధికారి వెంకటరెడ్డి, వ్యాయామ ఉపాధ్యాయ సంఘం సభ్యుడు మనోజ్‌కుమార్, హనుమంతరావు, అశోక్, కుమార్, చందర్, శ్రీనివాస్, రమాదేవి, దిలీప్‌కుమార్, నరేష్, రవి పాల్గొన్నారు.

ఏడునూతల గ్రామంలో..

కొడకండ్ల: ప్రస్తుత చలి తీవ్రతకు ఉపయుక్తంగా గ్రామస్తులకు తనవంతు సహాయంగా హైదరాబాద్‌లో నివాసం ఉంటున్న రాంపల్లి శ్రీనివాస్ దుప్పట్లను పంపిణీ చేశారు. ఏడునూతుల గ్రామానికి చెందిన ఆయన గ్రామస్తులకు చేయూతనివ్వాలనే సంకల్పంతో సోలాపూర్ నుంచి 1,200 దుప్పట్లను కొనుగోలు చేసి కులమతాలకు అతీతంగా గ్రామస్తులతో పాటు తండా గిరిజనులకు పంపిణీ చేశారు. మాజీ వైస్ ఎంపీపీ వీరసోములు, బ్రహ్మాచారి, ఎలికట్టే సోమన్న, పాపయ్య, లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

సామాజిక స్పృహను అలవర్చుకోవాలి


ఇంటిని ప్రారంభిస్తున్న ఎంపీఐ రవీందర్


కొడకండ్ల: సామాజిక స్పృహను ప్రతీఒక్కరు అలవర్చుకుని సేవా కార్యక్రమంలో భాగస్వాములు కావాలని ఎంపీఐ గంట రవీందర్, వందేమాతరం ఫౌండేషన్ చైర్మన్ రవీందర్‌రావు కోరారు. గురువారం మండలకేంద్రంలో దాతల సహకారంతో ఫ్రెండ్లీ కేర్ ఫౌండేషన్ వారు నిరుపేద వితంతువు అందె రెబ్బమ్మకు నిర్మించిన ఇళ్లను వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిరుపేద కుటుంబ దైన్య స్థితిని తెలుసుకుని స్వచ్ఛందగా సేవతో ఫౌండేషన్ దాతల సహకారంతో ఇంటిని నిర్మించి నిరుపేద కుటుంబానికి గూడు కల్పించడం అభినందనీయమన్నారు. ఈ సందర్భంగా స్వచ్ఛంద సేవ చేసిన వలంటీర్లు పదిమందికి ఎంపీఐ గంట రవీందర్ రూ.10 వేలు అందించారు. అనంతరం కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి ధర్మారపు భిక్షపతి శాలువాలతో సన్మానించారు. ఎస్సై చింత రాజు, ఫ్రెండ్లీకేర్ ఫౌవడేషన్ అధ్యక్షుడు ప్రసన్నకుమార్, జాషువా, ఆసీఫ్ పాల్గొన్నారు.

ప్రధాన అర్చకుడి మృతి


తాతాచార్యులు (ఫైల్)

లింగాలఘణపురం/జనగామ రూరల్: మండలంలోని నెల్లుట్ల శివారు శ్రీనివాసనగర్‌కాలనీలో దాసాంజనేయ ఆలయ ప్రధాన అర్చకుడు శ్రీమాన్ అద్దంకి తాతాచార్యులు(64) అనారోగ్యంతో గురువారం మృతి చెందాడు. జిల్లాలోని పాలకుర్తి మండలం శాతాపురం గ్రామానికి చెందిన తాతాచార్యులు 20 ఏళ్లుగా శ్రీనివాసనగర్ కాలనీలో ఉంటూ జనగామ పట్టణంలోని ఏబీవీ జూనియర్ కళాశాలలో సంస్కృత అధ్యాపకులుగా పనిచేశారు. ఆయన మృతి పట్ల కళాశాల యాజమాన్యం సంజీవరెడ్డి, నర్సింహారావుతో పాటు శ్రీనివాసనగర్ కాలనీ అధ్యక్ష, కార్యదర్శులు నరేందర్‌రెడ్డి, శ్రీనివాసు ఉన్నారు.


మనస్తాపంతో యువకుడి ఆత్మహత్య


నవీన్ (ఫైల్)

దేవరుప్పుల: తండ్రి ఆరోగ్య విషయమై కొడుకును మందలించినందుకు మనస్తాపం చెంది పురుగుల మందు తాగి ఆత్మహత్యాయత్నానికి ప్రయత్నించి చికిత్స పొందుతూ మృతి చెందిన సంఘట మాదాపురంలో చోటుచేసుకుంది. ఎస్సై ఊర సృజన్‌కుమార్ కథనం ప్రకారం.. మండలంలోని మాదాపురానికి చెందిన చిలుకాని నవీన్ (23) వ్యవసాయ పనులు చేసుకుంటూ జీవిస్తున్నాడు. ఈ క్రమంలో అతనికి మూత్రవిసర్జన సమస్య రావడంతో తల్లిదండ్రులకు చెప్పకుండా జనగామలోని ఓ ఆస్పత్రిలో ఆపరేషన్ చేయించుకున్నాడు. ఈ విషయమై తండ్రి శ్రీను తనకు విషయం చెప్పకుండా గోప్యంగా ఆపరేషన్ చేసుకోవడంపై మందలించాడు. దీంతో ఈ నెల 24వ తేదీన నవీన్ మనస్తాపం చెంది పురుగుల మందు సేవించగా మెరుగైన చికిత్స కోసం వరంగల్ ఎంజీఎంకు తీసుకెళ్లారు. 25వ తేదీ రాత్రి ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందగా తండ్రి ఫిర్యాదు మేరకు గురువారం కేసు నమోదు చేసినట్టు ఎస్సై పేర్కొన్నారు.

సంక్షిప్త సమాచారం

యువతి అదృశ్యం


అఖిల

జఫర్‌గఢ్: మండలంలోని లక్ష్మీనాయక్‌తండా గ్రామపంచాయితీ పరిధిలోని ఆర్‌సీ తండాకు చెందిన యువతి భూక్య అఖిల ఆచూకి లభించడం లేదంటూ తండ్రి యాకుబ్ స్థానిక పోలీస్ స్టేషన్‌లో గురువారం ఫిర్యాదు చేసినట్లు ఏఎస్సై వెంకటనారాయణ తెలిపారు. ఈసందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఈ నెల 23వ తేదీన కుటుంబ సభ్యులు ఇంట్లో లేని సమయంలో అఖిల ఇంటి నుంచి వెళ్లిపోవడం జరిగిందన్నారు. అప్పటి నుంచి ఆమె ఆచూకి కోసం కుటుంబ సభ్యులు వెతికినా లభించ లేదన్నారు. బాధిత కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఏఎస్సై తెలిపారు.

కేసు నమోదు

తరిగొప్పుల: ప్రభుత్వ నిషేధిత గుడుంబా తయారు చేసి విక్రయిస్తున్న మహిళపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై గుగులోతు శ్రీదేవి తెలిపారు. పోలీసు సిబ్బంది పెట్రోలింగ్ నిర్వహిస్తుండగా విశ్వసనీయ సమాచారం మేరకు మండలంలోని బొత్తలపర్రె గ్రామానికి చెందిన భూక్య సమ్మి ఇంటి వద్ద తనిఖీ చేపట్టగా నాలుగు లీటర్ల గుడుంబా పట్టుబడినట్లు తెలిపారు. గుడుంబా తయారు చేసి విక్రయిస్తున్న భూక్య సమ్మిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

పరామర్శ

జనగామ: కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు, బ్లాక్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు సర్వల నర్సింగ్‌రావు భార్య లలిత మృతి చెందగా గురువారం పలువురు నాయకులు పరామర్శించారు. డీసీసీ అధ్యక్షుడు కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ బనుక శివరాజ్‌యాదవ్, నాయకులు చెంచారపు శ్రీనివాస్‌రెడ్డి, డాక్టర్ రాజమౌళి, లింగాల నర్సిరెడ్డి, మహేందర్, సిద్దులు, బడికె ఇందిరా, కృష్ణస్వామి, మల్లారెడ్డి, శ్రీనివాస్, వేణు, సుధాకర్, భాస్కర్, ప్రకాశ్, పృథ్వీ, రఘు, అరవింద్ ఉన్నారు.

సంపత్‌రెడ్డికి నివాళి

చిల్పూరు: నాన్న ఆశయ సిద్ధికోసం పాటుపడుతానని పాగాల సంజనారెడ్డి అన్నారు. రాజవరంలో గురువారం తెలంగాణ ఉద్యమ కారుడు, దివంగత జెడ్పీ చైర్మన్ పాగాల సంపత్‌రెడ్డి జయంతి సందర్భంగా ఆయన విగ్రహానికి కూతురు సంజనారెడ్డి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కేజీబీవీలో విద్యార్థులకు, గ్రామంలో వృద్దులకు పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో జయపాల్‌రెడ్డి, నాయకులు రంగు రవి, ఎడ్ల శ్రీను, కర్ణాకర్, ప్రమోద్, ఉడుత అశోక్, బైరగోని కోటేశ్వర్, రంగు రత్నాకర్, ఎడ్ల రాజేష్ పాల్గొన్నారు.

బచ్చన్నపేటలో..

బచ్చన్నపేట: మండల కేంద్రంలో ఒగ్గు బీర్ల కళాకారుల సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు, కాంగ్రెస్ సీనియర్ నాయకుడు జంగిడి సిద్దులు తండ్రి పర్వయ్య మృతి చెందారు. కాగా, పలువురు నాయకులు నివాళులర్పించి బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు. రాష్ట్ర నాయకుడు నాగపురి కిరణ్‌కుమార్‌గౌడ్, బాల్‌రాజు, బాలకిషన్‌గౌడ్, బుచ్చయ్య, మహాత్మాచారి, యాదగిరి ఉన్నారు.